అక్షర దర్బార్
www.aksharadarbar.com
voice of the people
వెల ₹5
సోమవారం 06, జనవరి 2024 | సంపుటి :02 | సంచిక :283 | పేజీలు :05



దేశంలోకి హెచ్ఎంపీవీ

- భారత్‌లో కొత్త 'చైనా' వైరస్ కలకలం
- 4 ప్రధాన నగరాల్లో కేసులు
- ధ్రువీకరించిన ఐసీఎంఆర్..
- మాస్కులు ధరించాలని కర్ణాటక ప్రభుత్వం ఆదేశం

03

ఆర్టీసీని అభివృద్ధిలోకి తెచ్చాం

- రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- హన్మకొండలో ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభం

02

31లోగా ఇందిరమ్మ ఇళ్లు

- అత్యంత పారదర్శకంగా పథకం అమలు
- ఎంపీడీవో కార్యాలయాల్లో దరఖాస్తులు..
- భద్రకాళి చెరువు పూడికతీత పనులకు టెండర్లు
- 26 నుంచి రైతు భరోసా.. కొత్త రేషన్ కార్డుల ప్రక్రియ
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
- హనుమకొండ కలెక్టరేట్‌లో సమీక్ష
- అధికారులకు దిశానిర్దేశం

05

పర్యాటకులను ఆకర్షించేలా బ్లాక్ బెర్రీ దివి

పర్యాటక సాంస్కృతిక శాఖ సెక్రెటరీ స్మితా సబర్వాల్

04

పోలీస్ దందా

- ఇసుక, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాకు సహకారం
- ఉన్నతాధికారుల హెచ్చరికలు బేఖాతర్
- తాజాగా తొర్రూరు సీఐ కార్యాలయంలో ఏసీబీ దాడులు
- రూ. 4 లక్షలు ఇవ్వాలంటూ వ్యాపారికి సీఐ జగదీష్ బెదిరింపులు
- సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌ను అదుపులోకి తీసుకున్న అధికారులు
- ఇటీవలే అవినీతి ఆరోపణలతో ఎల్కతుర్తి ఎస్సై సస్పెన్షన్
- గతంలో రూ.40 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన పర్వతగిరి ఎస్సై ..
- డిపార్ట్‌మెంట్‌లో కలకలంరేపుతున్న వరుస ఘటనలు



- మితిమీరుతున్న ఎస్సైలు, సీఐల ఆగడాలు
- అక్రమార్జన కోసం కొందరు అడ్డదారులు
- వ్యాపారులను పీడించి అక్రమ వసూళ్లు
- కేసుల నుంచి తప్పిస్తామంటూ లంచాల కోసం వేధింపులు

02

ఉమ్మ డి వరంగల్ జిల్లాలో కొందరు ఖాకీలు కట్టు తప్పుతున్నారు. అక్రమార్జన కోసం అడ్డదారులు తొక్కుతున్నారు. విధి నిర్వహణలో అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్న ఉన్నతాధికారుల హెచ్చరికలను పెడచెవిన పెట్టి మరీ యథేచ్ఛగా వసూళ్ల పర్వాన్ని కొనసాగిస్తున్నారు. వేటు పడుతున్నా లంచగొండి అధికారుల్లో మార్పు రావడంలేదు. అక్రమార్కులతో అంటకాగడం, దోపిడీదారులతో చేతులు కలపడంతోపాటు చీకటి వ్యాపారాలకు సహకరించడంతోపాటు కేసుల్లో ఇరుకున్న వాళ్లను లంచాల కోసం బెదిరింపులకు దిగుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. పోలీస్‌శాఖ ప్రతిష్ఠను దిగజార్చేలా కొంతమంది పని చేస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈక్రమంలోనే తాజాగా మహబూబాబాద్ జిల్లా తొర్రూరు సీఐ కార్యాలయంలో అవినీతి నిరోధకశాఖ అధికారులు దాడులు నిర్వహించడం, సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌ను అదుపులోకి తీసుకోవడం డిపార్ట్‌మెంట్‌లో కలకలం రేపింది. ఈ ఘటన పోలీస్‌శాఖలో జరుగుతున్న అవినీతిపై మరోమారు చర్చకు తెరలేపింది. ఇటీవలే అవినీతి ఆరోపణలపై హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి ఎస్సై రాజ్‌కుమార్‌పై సీపీ అంబర్ కిషోర్ ఝా సస్పెన్షన్ వేటు వేసిన సంగతి తెలిసిందే. –అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

తొర్రూరు సీఐ అరెస్టు

- ఏసీబీకి చిక్కిన సీఐ జగదీష్
- లంచం రూ.4 లక్షలు డిమాండ్.. రూ.2 లక్షలు వసూలు
- మిగతా డబ్బు కోసం వేధింపులు.. ఏసీబీకి ఫిర్యాదు
- ఆధారాలతో సీఐపై కేసు నమోదు చేసిన ఏసీబీ

02

ఐఈడీ .. బూబీ ట్రాప్స్!

- భద్రతా బలగాలే టార్గెట్
- బాంబుల మోతతో దద్దరిల్లుతున్న దండకారణ్యం
- పోలీసులే లక్ష్యంగా మావోయిస్టుల పంజా ..
- ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగాల వాహనం పేల్చివేత
- 8 మంది జవాన్లు, ఓ డ్రైవర్ మృతి
- మరికొందరికి తీవ్ర గాయాలు

05

ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో దారుణం జరిగింది. భద్రతా బలగాలు ప్రయాణిస్తున్న వాహనాన్ని మావోయిస్టులు ఐఈడీ బాంబుతో పేల్చివేశారు. సోమవారం జరిగిన ఈ ఘటనలో 8 మంది భద్రతా సిబ్బంది, ఒక డ్రైవర్ చనిపోయారని సమాచారం. మరొకరి పరిస్థితి విషమంగా ఉందని, మరో ఐదుగురికి గాయాలయ్యాయని తెలుస్తోంది. బీజాపూర్ జిల్లా బద్రె – కుట్రు రహదారిలో ఈ ఘటన జరిగినట్లు బస్తర్ ఐజీ ధృవీకరించారు.

–అక్షరదర్బార్, వరంగల్

సోమవారం
06.01.2025
www.aksharadarbar.com
అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

పోలీస్ దందా!

మితిమీరుతున్న ఎస్సైలు, సీఐల ఆగడాలు

- అక్రమార్జన కోసం కొందరు అడ్డదారులు
- వ్యాపారులను పీడించి అక్రమ వసూళ్లు
- కేసుల నుంచి తప్పిస్తామంటూ లంచాల కోసం వేధింపులు
- ఇసుక, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాకు సహకారం
- ఉన్నతాధికారుల హెచ్చరికలు బేఖాతర్
- తాజాగా తొర్రూరు సీఐ కార్యాలయంలో ఏసీబీ దాడులు
- రూ. 4 లక్షలు ఇవ్వాలంటూ వ్యాపారికి సీఐ జగదీష్ బెదిరింపులు
- సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌ను అదుపులోకి తీసుకున్న అధికారులు
- ఇటీవలే అవినీతి ఆరోపణలతో ఎల్కతుర్తి ఎస్సై రాజ్‌కుమార్ సస్పెన్షన్
- గతంలో లంచం తీసుకుంటూ పట్టుబడిన పర్వతగిరి ఎస్సై వెంకన్న
- డిపార్ట్‌మెంట్‌లో కలకలంరేపుతున్న వరుస ఘటనలు

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొందరు ఖాకీలు కట్టు తప్పుతున్నారు. అక్రమార్జన కోసం అడ్డదారులు తొక్కుతున్నారు. విధి నిర్వహణలో అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్న ఉన్నతాధికారుల హెచ్చరికలను పెడచెవిన పెట్టి మరీ యథేచ్ఛగా వసూళ్ల పర్వాన్ని కొనసాగిస్తున్నారు. వేటు పడుతున్నా లంచగొండి అధికారుల్లో మార్పు రావడంలేదు. అక్రమార్కులతో అంటకాగడం, దోపిడీదారులతో చేతులు కలపడం, చీకటి వ్యాపారాలకు సహకరించడంతోపాటు కేసుల్లో ఇరుకున్న వాళ్లను లంచాల కోసం బెదిరింపులకు దిగుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. పోలీస్‌శాఖ ప్రతిష్ఠను దిగజార్చేలా కొంతమంది పని చేస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈక్రమంలోనే తాజాగా మహబూబాబాద్ జిల్లా తొర్రూరు సీఐ కార్యాలయంలో అవినీతి నిరోధకశాఖ అధికారులు దాడులు నిర్వహించడం, సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌ను అదుపులోకి తీసుకోవడం డిపార్ట్‌మెంట్‌లో కలకలం రేపింది. ఈ ఘటన పోలీస్‌శాఖలో జరుగుతున్న అవినీతిపై మరోమారు చర్చకు తెరలేపింది. ఇటీవలే అవినీతి ఆరోపణలపై హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి ఎస్సై రాజ్‌కుమార్‌పై సీపీ అంబర్ కిషోర్ ఝా సస్పెన్షన్ వేటు వేసిన సంగతి తెలిసిందే.

లంచం కోసం వ్యాపారికి సీఐ బెదిరింపులు

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ దాడులు కలకలం రేపాయి. తొర్రూరు సీఐ జగదీష్‌పై అవినీతి ఆరోపణలు రావడంతో వరంగల్ రేంజ్ ఏసీబీ అధికారులు సోమవారం ఉదయం ఆయన కార్యాలయంలో సోదాలు నిర్వహించారు. తొర్రూరుకు చెందిన వ్యాపారి సరుకులు సరఫరా చేయాలంటే రూ. 4 లక్షలు ఇవ్వాలంటూ సీఐ జగదీష్ డిమాండ్ చేశారు. అందుకుగాను రెండు నెలల క్రితం వ్యాపారి రూ. 2 లక్షలు ఇచ్చారు. మిగిలిన డబ్బు కూడా ఇవ్వాలని సీఐ ఒత్తిడి చేయడంతో ఆ వ్యాపారి ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. దీంతో అధికారులు తొర్రూరు సీఐ కార్యాలయంలో దాడులు చేసి జగదీష్‌ను అదుపులోకి తీసుకున్నారు. లంచం వ్యవహారంలో ఓ సీఐని ఏసీబీ అరెస్ట్ చేయడం సంచలనంగా మారింది.

రూ.40 వేలు తీసుకుంటూ ఎస్సై వెంకన్న..

గత సంవత్సరం ఆగస్టు 2న వరంగల్ జిల్లా పర్వతగిరి ఎస్సై గుగులోత్ వెంకన్న అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కాడు. బెల్లం లోడుతో వెళ్తున్న ట్రాలీ వాహనాన్ని అన్నారం షరీఫ్ వద్ద పర్వతగిరి పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. అయితే రూ.20వేలు ఆన్‌లైన్ ట్రాన్స్‌ఫర్ చేయడంతో ముగ్గురు నిందితులను వదిలేశాడు. స్టేషన్ బెయిల్ ఇచ్చేందుకు మరో రూ.50వేలు ఇవ్వాలని ఒత్తిడి చేయడంతో నిందితుడు బాధావత్ భాస్కర్ ఏసీబీని ఆశ్రయించాడు. అధికారుల పథకం ప్రకారం రూ.40 వేలు లంచం ఇవ్వడంతో ఏసీబీ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. అనంతరం ఎస్సై, డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు.

పర్వతగిరి సీఐ శ్రీనునాయక్, ఐనవోలు ఎస్సై అనిల్ కుమార్ సస్పెన్షన్

గత ఆగస్టు 12న వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలో పని చేస్తున్న ఇద్దరు అధికారులపై సీపీ అంబర్ కిషోర్ ఝా సస్పెన్షన్ వేటు వేయండ చర్చనీయాంశమైంది. పర్వతగిరి సీఐగా పనిచేస్తున్న ఈ శ్రీనివాస్ నాయక్ తో పాటు వీఆర్‌లో ఉన్న ఎస్సై అనిల్ కుమార్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పర్వతగిరి సీఐ శ్రీను నాయక్ అప్పటి ఐనవోలు ఎస్సై అనిల్ కుమార్ ఓ కేసులో నిందితుల నుంచి డబ్బులు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు రావడంతో సీపీ ఇద్దరినీ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే.

ఎల్కతుర్తి ఎస్సై రాజ్ కుమార్ సస్పెన్షన్

అవినీతి ఆరోపణలపై హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి ఎస్ఐ రాజ్‌కుమార్‌పై సస్పెన్షన్ వేటు పడింది. డిసెంబర్ 20వ తేదీన వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్సై రాజ్‌కుమార్‌పై కొంతకాలంగా అవినీతి ఆరోపణలు ఉన్నాయి. అక్రమార్కులకు అండగా ఉంటున్నాడని ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేరాయి. అంతేగాక పీడీఎస్ , ఇసుక అక్రమ రవాణాకు సహకరిస్తున్నాడని, వ్యాపారుల నుంచి వసూళ్లకు పాల్పడ్డారనే ఆరోపణల నేపథ్యంలో ఎస్సై వేటువేయడం తెలిసిందే.

రూ. వెయ్యి కోసం కొట్టుకున్న కానిస్టేబుళ్లు

రూ.వెయ్యి లంచం డబ్బుల కోసం వరంగల్ జిల్లా నెక్కొండ పోలీస్ స్టేషన్‌లో ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లు ఘర్షణ పడిన ఘటన తీవ్ర చర్చనీయాంశమైంది.సోషల్ మీడియాలో నవంబర్ 4న వైరల్ అయ్యింది. నెక్కొండ ఎస్సై మహేందర్ సెలవుపై వెళ్లడంతో పోలీస్‌స్టేషన్ బాధ్యతలను ఓ హెడ్‌కానిస్టేబుల్‌కు అప్పగించారు. అతడు ఓ ఫిర్యాదుదారుడి నుంచి రూ.వెయ్యి లంచం తీసుకున్నాడు. మరో హెడ్ కానిస్టేబుల్ తన వాటా అడగడంతో గొడవ జరగడం, ఈ విషయం కాస్తా ఉన్నతాధికారులకు సీరియస్‌గా తీసుకున్న సీపీ ఇద్దరినీ అక్కడి నుంచి వేర్వేరు ప్రాంతాలకు ట్రాన్స్‌ఫర్ చేశారు.

ఆర్టీసీని అభివృద్ధిలోకి తెచ్చాం

రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హన్మకొండలో ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభం

అక్షరదర్బార్, హన్మకొండ: రాష్ట్రంలో ఆర్టీసీని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం హనుమకొండ హయాగ్రీవాచారి మైదానంలో వరంగల్ రీజియన్‌కు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 50 ఎలక్ట్రికల్ బస్సులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ .. కొత్తగా ఆర్టీసీలో 3000 మందికి ఉద్యోగాలు, 1000 బస్సులను కొనుగోలు చేసిందని పేర్కొన్నారు.

బస్సులను ప్రారంభిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

4,500 కోట్లు ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించింది

హనుమకొండ జిల్లాకు 112 ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వం కేటాయించిందని, మొదటి విడతలో 50 బస్సులను వరంగల్ రీజియన్‌కు వచ్చాయన్నారు. సంక్రాంతి పండుగకు మరో 30 బస్సులను ప్రభుత్వం కేటాయించనుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలలో భాగంగా ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 127 కోట్ల మంది మహిళలు రాష్ట్రవ్యాప్తంగా ఉచితంగా ప్రయాణించినట్లు చెప్పారు. దీనివల్ల రూ.4,500 కోట్ల ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించిందన్నారు. జిల్లాలో ఎలక్ట్రికల్ బస్సుల నిర్వహణ నిమిత్తం చార్జింగ్ స్టేషనులకు 10 కోట్ల రూపాయలను ఖర్చు చేయనుందని తెలిపారు.

తొర్రూరు సీఐ అరెస్టు

- ఏసీబీకి చిక్కిన సీఐ జగదీష్
- లంచం రూ.4 లక్షలు డిమాండ్.. రూ.2 లక్షలు వసూలు
- మిగతా డబ్బు కోసం వేదింపులు.. ఏసీబీకి ఫిర్యాదు
- ఆధారాలతో సీఐపై కేసు నమోదు చేసిన ఏసీబీ

అక్షర దర్బార్, తొర్రూరు: రూ.4 లక్షలు డిమాండ్ చేసి రూ.2 లక్షల లంచం తీసుకున్నాడని ఏసీబీ అధికారులకు బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అవినీతి అధికారిగా ఆరోపణలు ఎదుర్కొంటూ తొర్రూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న కే. జగదీష్ ను ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. ఈ విషయంపై ఏసీబీ డీఎస్పీ సాంబయ్య తెలిపిన వివరాల ప్రకారం.. గత రెండు నెలల క్రితం పిడిఎస్ బియ్యం లారీని పట్టుకోవడం జరిగిందని, బియ్యం లారీ యజమాని నుండి 4 లక్షల రూపాయలను తొర్రూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ కే.జగదీష్ డిమాండ్ చేసి అక్టోబర్ 3న 2 లక్షల రూపాయల నగదును తీసుకోవడం జరిగిందన్నారు. మిగతా 2 లక్షల రూపాయలు ఇవ్వాలని, లారీ యజమానిని వేధించగా వరంగల్ లో ఉన్న ఏసీబీ స్టేషన్ ను ఆశ్రయించి ఫిర్యాదు చేయడంతో పై అధికారుల సూచనల మేరకు తొర్రూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ జగదీష్ పై కేసు నమోదు చేయడం జరిగిందని, డబ్బులు డిమాండ్ చేసి నట్లుగా పూర్తి వీడియోలను, రికార్డింగ్ లు స్వాధీనం చేసుకుని గెజిటెడ్ నాన్ గెజిటెడ్ అధికారుల ముందు వీడియో రికార్డింగ్లులను పూర్తిగా వారి ముందు ప్రవేశపెట్టి సీఐ జగదీష్ ను సోమవారం తొర్రూరు పోలీస్ స్టేషన్ లో ఏసీబీ కస్టడీకి తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఇతడిని వరంగల్ ఏసీబీ స్టేషన్ కు తరలించి మంగళవారం ఉదయం ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టి రిమాండ్ కు తరలించ నున్నట్టు వెల్లడించారు.

దేశంలోకి హెచ్ఎంపీవీ



- భారత్ లో కొత్త 'చైనా' వైరస్ కలకలం..
- నాలుగు ప్రధాన నగరాల్లో కేసులు
- మాస్కులు ధరించాలని కర్ణాటక ఆదేశం
- ధృవీకరించిన ఐసీఎంఆర్..

అక్షరదర్బార్, ఢిల్లీ: భారత్లో కొత్త 'చైనా' వైరస్ కలకలం రేపుతోంది. దేశంలోని 4 ప్రధాన నగరాలు బెంగళూరు, అహ్మదాబాద్, కోల్‌కత్తా, చెన్నైలో కేసులు నమోదయ్యాయి. కర్ణాటకలో ఇప్పటికే రెండు, గుజరాత్లో ఒక హ్యూమన్ మెటా న్యూమో వైరస్ (హెచ్ఎంపీవీ) కేసులను ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ గుర్తించింది. ఈమేరకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ సోమవారం వివరాలు వెల్లడించింది. బెంగళూరులోని బాప్టిస్ట్ ఆస్పత్రిలో చేరిన బ్రోంకోప్ న్యూమోనియా వ్యాధి చరిత్ర కలిగిన ఓ 8 నెలల ఆడ శిశువుకు వైరస్ నిర్ధారణ అయిందని ఆరోగ్య శాఖ పేర్కొంది. ఆమెతో పాటు మరో 3 నెలల చిన్నారిలో వైరస్ గుర్తించినట్లు తెలిపింది. అహ్మదాబాద్‌లో వైరస్ సోకిన మరో చిన్నారికి ప్రస్తుతం చికిత్స అందుతోందని, ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వెల్లడించింది. వరుసగా కేసులు వెలుగు చూస్తుండడంతో ప్రభుత్వాలు అప్రమత్తమయ్యాయి. ఫారిన్ ట్రావెల్ హిస్టరీ లేకపోయినా పాజిటివ్ నిర్ధారణ అవుతుండడంతో లక్షణాలు ఉన్న వారు బహిరంగ ప్రదేశాల్లో తిరగవద్దని వైద్యాధికారులు సూచిస్తున్నారు. జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాల్లో మాస్కులు ధరించాలని కర్ణాటక ప్రభుత్వం ఆదేశించింది.

గిర్నిబావిలో రాస్తారోకో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

రైతుభరోసా ఎకరాకు రూ.15 వేలు ఇవ్వాలి

- గిర్నిబావి సెంటర్లో రైతులకు మద్దతుగా బీఆర్ఎస్ నాయకుల ధర్నా

అక్షర దర్బార్, దుగ్గొండి : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా రైతు భరోసా పథకం కింద ఎకరాకు రు.15 వేలు ఇవ్వాలని బీఆర్ఎస్ దుగ్గొండి మండల కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం దుగ్గొండి మండల కమిటీ ఆధ్వర్యంలో గిర్నిబావి వద్ద రైతులకు మద్దతుగా ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుభరోసా ఇవ్వకుండా మోసం చేస్తోందని మండిపడ్డారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుకునే రాజేశ్వరరావు, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ , , నర్సంపేట నియోజకవర్గ యూత్ కన్వీనర్ శానబోయిన రాజకుమార్,మాజీ ఎంపీపీ కాట్ల కోమల భద్రయ్య,క్లస్టర్ ఇంచార్జ్ కంచరకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రాంబాబు పాల్గొన్నారు.

వేజ్ బోర్డ్ చైర్మన్, డైరెక్టర్ ప్రమాణ స్వీకారం..

జనక్ ప్రసాద్, చంద్రప్రకాష్ ను సన్మానిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

అక్షర దర్బార్, శాయంపేట : రాష్ట్ర మినిమం వేజెస్ బోర్డు చైర్మన్ గా జనక్ ప్రసాద్ హైదరాబాద్ లో సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమానికి ఐఎన్టీయూసీ అధ్యక్షుడు మారపల్లి రాజేందర్ హాజరై శుభాకాంక్షలు తెలిపారు. అందేవిధంగా అడ్వైజరీ బోర్డు మెంబర్ గా మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా చంద్రప్రకాష్ ను కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి సన్మానించి, మాట్లాడారు. కార్మికుల సంక్షేమానికి పాటుపడాలని, వారికి అండగా ఉండాలని చంద్ర ప్రకాష్ ను కోరారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్, డైరెక్టర్ శానం కుమారస్వామి, నాయకులు పోలపల్లి శ్రీ నివాస్ రెడ్డి, రఘుపతి రెడ్డి, అబ్బు ప్రకాశ్ రెడ్డి, చిం దం రవి, వైనాల కుమారస్వామి, కందగట్ల రవి, దుబాసి కృష్ణమూర్తి, మారపల్లి కట్టయ్య, ఐఎన్టియుసి మండల అధ్యక్షుడు రాజేందర్, వరదరాజు, మార్కండేయ, వీరన్న, మధుసూదన్ పాల్గొన్నారు.

కాళేశ్వరం నీళ్లు ఇవ్వండి

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తిరుపతి

ప్రజావాణిలో వినతి పత్రం అందజేస్తున్న తిరుపతి

అక్షర దర్బార్, మహాదేవపూర్ : కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా పలిమెల మండల పంటపొలాలకు నీరు అందించాలని బీఆర్ఎస్ పార్టీ పలిమెల మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి సోమవారం ప్రజావాణిలో వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఆ ప్రాజెక్టుకు ఉమ్మడి మహాదేవపూర్ మండలంలో ఉన్నప్పుడే శంకుస్థాపన చేశారని ఇప్పుడు నాలుగు మండలాల్లో మాత్రమే సర్వే చేయడం సరికాదని, పలిమెల మండలం కూడా భూపాలపల్లి జిల్లాలోనే ఉందని అధికారులు పునరాలోచించి చిన్న కాళేశ్వరం లిఫ్ట్ నుండి పలిమేల మండలానికి నీటి సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మడే సత్యనారాయణ, ఆలం సత్యనారాయణ, అనపర్తి కిష్ట స్వామి, రాకేష్, కామేష్, వినోద్, బిక్షమయ్య లు పాల్గొన్నారు.

చర్లపల్లి టెర్మినల్ షురూ..

- వర్చువల్ గా ప్రారంభించిన ప్రధాని మోడీ
- కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

అక్షరదర్బార్, హైదరాబాద్: సర్వ హంగులతో స్టేట్ ఆఫ్ ఆర్ట్ టెక్నాలజీతో అత్యాధునాతనంగా నిర్మించిన చర్లపల్లి రైల్వే టెర్మినల్ ను సోమవారం మధ్యాహ్నం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎయిర్‌పోర్టును తలపించేలా చర్లపల్లి రైల్వే స్టేషన్ నిర్మాణం జరిగిందని, రూ.413 కోట్ల వ్యయంతో చర్లపల్లి రైల్వే టెర్మినల్ పనులు చేపట్టామన్నారు. ఓఆర్ఆర్‌కు అత్యంత సమీపంలో చర్లపల్లి ఉందని, తెలంగాణ ప్రగతిలో ఇది అత్యంత కీలకంగా మారబోతోందని, సోలార్ స్టేషన్‌గా దీన్ని అభివృద్ధి చేశారని మోదీ వ్యాఖ్యానించారు. భారత రైల్వేలకు బెంచ్ మార్క్ క్రియేట్ చేస్తున్నామని, కొత్తది మందిని వందేభారత్ రైళ్లు గమ్యం చేరుస్తున్నాయని ప్రధాని పేర్కొన్నారు. త్వరలోనే బుల్లెట్ రైలు సాకారం అవుతుందని, పదేళ్లలో 30 వేల కి.మీ. రైల్వే లైన్లు నిర్మించామని అన్నారు. నాలుగు విభాగాలుగా రైల్వేలను అభివృద్ధి చేస్తున్నామని, మౌలిక వసతులు, ప్రయాణికుల సదుపాయాలు, మూరుమూల ప్రాంతాలకు కనెక్టివిటీ, ఉపాధి కల్పనే తమ లక్ష్యమని మోదీ పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్, ఒడిషా, తెలంగాణలో.. కొత్త కనెక్టివిటీకి ఏర్పాట్లు జరిగాయని, రైల్వే ఆధునికీకరణకు ప్రాధాన్యం ఇస్తున్నామని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు.

అవార్డు అందుకుంటున్న శ్రీనివాస్

శ్రీనివాస్‌కు పూలే జాతీయ అవార్డు

అక్షర దర్బార్,మహాదేవపూర్: బీసీ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, మండల కేంద్రానికి చెందిన శ్రీనివాస్ మహాత్మ జ్యోతి బాపూలే జాతీయ అవార్డు అందుకున్నాడు. ఈ మేరకు ఆదివారం హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన సాహిత్య అకాడమీ ఎనిమిదవ జాతీయ సదస్సులో బహుజన సాహిత్య అకాడమీ సెలక్షన్ నేషనల్ కమిటీ చైర్మన్ నల్ల రాధాకృష్ణ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ అవార్డుతో మరింత ఉత్సాహంగా బీసీల ఐక్యతకు, బీసీల రాజ్యాధికారం కోసం కృషి చేస్తానని అన్నారు.

కోతుల బారి నుండి కాపాడండి

అక్షర దర్బార్, మహాదేవపూర్ : మండల కేంద్రంలో కోతులు బీభత్సం సృష్టిస్తున్నాయని, వాటి బారిన పడి ఎంతోమంది గాయపడి ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని, వెంటనే కోతుల సమస్యను పరిష్కరించాలని అటవీశాఖాధికారికి ముస్లిం హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడు అమీన్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో విచ్చలవిడిగా కోతులు సంచరిస్తున్నాయని, బయటికి వెళ్లాలంటేనే ప్రజలు జంకుతున్నారని, అటవీ శాఖ అధికారులు స్పందించి కోతుల బెడద నుండి కాపాడాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కమిటీ మెంబర్లు కమ్మర్ పాషా, సయ్యద్ సాజిద్ అలీ, అయుబుద్దిన్, ఇనాయత్ అలీ, ఇంతియాజ్ బేగ్ పాల్గొన్నారు.

అటవీ అధికారికి వినతి పత్రం ఇస్తున్న నాయకులు

పిల్లల పట్ల తల్లిదండ్రులు బాధ్యతతో మెదలాలి

అక్షర దర్బార్, చెన్నారావుపేట: తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల బాధ్యతతో మెదలాలని అమీనాబాద్ మోడల్ స్కూల్ హెచ్ఎం చిట్టె జ్యోతి అన్నారు. సోమవారం అమీనాబాద్ మోడల్ స్కూల్ లో పేరెంట్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం చిట్టె జ్యోతి మాట్లాడుతూ.. తల్లిదండ్రులు నెలకోసారి పాఠశాలకు వచ్చి తమ విద్యార్థుల హాజరు శాతాన్ని అడిగి తెలుసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాజు, ఉపాధ్యాయులు టి.సుధాకర్, రాము, రాజేంద్రప్రసాద్, మీనా కుమారి మరియు పేరెంట్స్ మన్నెం ఉపేంద్ర వీరేందర్ రెడ్డి,కె.అరుణ, పి.అనిత, సిహెచ్ శిరీష,ఎల్ అనిత, సుహాసిని, రమేష్ తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

సోమవారం
06.01.2025
www.aksharadarbar.com
అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

పనులను అడ్డుకుంటున్న ఎలికేశ్వరం గ్రామ రైతులు

పరిహారం ఇవ్వకుండానే కెనాల్ పనులు

- చిన్న కాళేశ్వరం ప్రాజెక్టులో మేఘా కంపెనీ ఇష్టారాజ్యం
- పనులను అడ్డుకున్న ఎలికేశ్వరం గ్రామ రైతులు
- పోలీసుల పహారాలో పనులు నిర్వహిస్తున్న కంపెనీ

అక్షర దర్బార్, మహాదేవపూర్ : చిన్న కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న కాలువ కెనాల్ పనులను ఎలికేశ్వరం గ్రామ రైతులు అడ్డుకున్నారు. తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే మెగా కంపెనీ తమ భూముల్లో పనులు నిర్వహిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు చేసిన సర్వేకు విరుద్ధంగా మరో సర్వే చేసి తమ భూములు లాక్కోవడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని తమ భూముల్లో తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా నష్టపరిహారం అందించకుండా కెనాల్ పనులను నిర్వహిస్తుండటం ఏంతవరకు సమంజసం అని వారు ఆరోపించారు. సాగు చేసుకుంటున్న టువంటి భూమిని లాక్కుంటే మా జీవనోపాధి కోల్పోతామని ప్రస్తుత మార్కెట్ విలువ కంటే రెండింతలు నష్టపరిహారం చెల్లించిన తర్వాత పనులు నిర్వహించాలని లేదంటే తాము చావడానికైనా సిద్ధమని రైతులు ఆరోపిస్తున్నారు.

పోలీసు పహారాతో

చిన్న కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా కెనాల్ పనులు నిర్వహిస్తున్న మెగా కంపెనీ పోలీస్ పహారతో బెదిరింపులకు పాల్పడుతూ పనులు నిర్వహిస్తుందని ఆయా గ్రామాల రైతులు విమర్శలు చేస్తున్నారు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న మెగా కంపెనీ తీర్పట్ల ఆయా గ్రామాల రైతులు ఆందోళనకు గురవుతున్నారు రైతులకు నష్టపరిహారం అందించకుండానే కెనాల్ పనులు నిర్వహించడం పట్ల రైతులు గగ్గోలు పెడుతున్నారు.

రెవెన్యూ అధికారుల తీరుపై విమర్శలు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సర్వే నిర్వహించిన చిన్న కాలేశ్వరం ప్రాజెక్టు కెనాల్ పనులకు ప్రస్తుతం నిర్వహించిన సర్వేకు విరుద్ధంగా ఉందని రెవిన్యూ అధికారులు గతంలో నిర్వహించిన సర్వేను కాకుండా మరో సర్వేను నిర్వహించి రైతుల భూములను లాక్కోవడం పట్ల విమర్శలు వెలువెత్తుతున్నాయి. పోలీసులు రెవెన్యూ సిబ్బందిని పెట్టి అక్రమంగా భూములు లాక్కుంటే ఊరుకునేది లేదని తాము సాగు చేసుకుంటున్న భూములను అన్యాక్రాంతం చేస్తే ఊరుకునేది లేదని ఆయా గ్రామాల రైతులు హెచ్చరిస్తున్నారు.

అపూర్వ సమ్మేళనం

- తిమ్మంపేటలో పూర్వ విద్యార్థుల సమావేశం
- పాత జ్ఞాపకాలను నెమరువేసుకుని ఆనందంగా గడిపిన విద్యార్థులు

అక్షర దర్బార్, దుగ్గొండి : దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామంలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. తిమ్మంపేటలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2000–2001 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు ఒకచోట కలుసుకుని పాత జ్ఞాపకాలను నెమరువేసుకుని సంతోషంగా గడిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రమౌళి, రాజేశ్వర్ రావు, జయప్రద, షాహన పర్వీన్, సారంగపాణి, సమ్మిరెడ్డి యాకయ్య, ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు ప్రకాష్ ముప్పిడి, పూర్వ విద్యార్థులు దండు కర్ణకార్, పాలడుగుల శివ, నాగెల్లి సుభాష్, రఘు కర్ణకర్ ,కృష్ణంరాజు, శంకర్, రాజేందర్, రమేష్ ,రాజు, శైలజ ,ఝాన్సి ,విజయ రమ, శ్వేత తదితరులు పాల్గొన్నారు

సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

రైతులకు వెన్నుపోటు పొడిచిన కాంగ్రెస్

- మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్

ధర్నాలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్

అక్షర దర్బార్, కేసముద్రం: రైతు భరోసా పేరిట గొప్పలు చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి, ఏటా ఎకరానికి రూ.15 వేల చొప్పున ఇస్తామని చెప్పి ఎకరాకు రూ.12 వేలు మాత్రమే ఇస్తామని చెప్పడం ప్రభుత్వం దిగజారుడుతనానికి నిదర్శనం అని మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ విమర్శించారు. రైతు భరోసా పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేసిన మోసానికి నిరసనగా సోమవారం వ్యవసాయ మార్కెట్ ఎదురుగా మండల బీఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ.. దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ చేతిలో రైతులు మోసపోతూనే ఉన్నారని విమర్శించారు. ఎన్నికల సమయంలో రైతు భరోసా కింద అన్నదాతలకు పంటల పెట్టుబడి సాయంగా ఏటా ఎకరానికి రూ.15 వేల చొప్పున ఇస్తామని మేనిఫెస్టోలో కాంగ్రెస్ పెట్టిందని ఇప్పుడు ఆ రైతుభరోసాను రూ.12 వేలకే పరిమితం చేయడమంటే రైతులను వంచించడమేనని మండిపడ్డారు. రైతులకు, కౌలు రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం యావత్ రైతాంగాన్ని మోసం చేసిందని విమర్శించారు. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఓలం చంద్రమోహ న్ పిఎసిఎస్ చైర్మన్ దికొండ వెంకన్న, మండల పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ నజీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు సట్ల వెంకన్న, కొమ్ము రాహుల్ టౌన్ పార్టీ అధ్యక్షుడు గుగులోత్ వీరు నాయక్,మాజీ మార్కెట్ డైరెక్టర్ హరీష్ నాయక్, మండల కమిటీ అధికార ప్రతినిధి మోడం రవీందర్ గౌడ్, మండల నాయకులు ఘనపారపు రమేష్, తారా సింగ్ అన్నెపాక వెంకన్న, ఊకంటి యాకుబ్ రెడ్డి పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో విద్యార్థి మృతి

అక్షరదర్బార్, నర్సంపేట: వరంగల్ జిల్లా నర్సంపేట మండలంలోని ముగ్దుంపురం గ్రామం వద్ద ఓ విద్యార్థి విద్యుద్ఘాతంతో మృతి చెందాడు. నిర్మల్ జిల్లాకు చెందిన విద్యార్థి అవినాష్ ముగ్దుంపురంలోని జయముకి కళాశాలలో ఫార్మ్– డి మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఇదే గ్రామంలో కళాశాల సమీపంలో ఉన్న ఓ ప్రైవేట్ హాస్టల్లో ఉంటున్న విద్యార్థి అవినాష్ సోమవారం హాస్టల్ వద్ద బోరు మోటర్ పైపును సరిచేస్తుండగా విద్యుద్ఘాతానికి గురై చనిపోయాడు. సంఘటన జరిగింది ప్రైవేటు హాస్టల్ వద్ద కావడం వల్ల తమ కళాశాలకు సంబంధం లేదని జయముకి కళాశాల యాజమాన్యం పేర్కొంటున్నట్లు తెలిసింది. అయితే ప్రైవేటు హాస్టల్ నిర్వాహకుల నిర్లక్ష్యం వల్లే అవినాష్ మృతి చెందాడని సహచర విద్యార్థులు తెలిపారు.

కొత్త సంవత్సరంలో నూతనోత్సాహంతో పనిచేయాలి

- భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే
- జిల్లా కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

కేక్ కట్ చేస్తున్న జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : నూతన సంవత్సరంలో పోలీసు అధికారులు, సిబ్బంది నూతన ఉత్సాహంతో, నిర్దేశిత లక్ష్యం దిశగా పనిచేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా కార్యాలయంలో ఎస్పీ ఆధ్వర్యంలో అదనపు ఎస్పీలు, డీఎస్పీలు, ఇన్ స్పెక్టర్లు మినిస్టీరియల్ అధికారులు, సిబ్బంది తదితరులతో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ పోలీసు ఉద్యోగం అనేది ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, శాంతిభద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలు కృషిచేసినప్పటికీ తగినంత గుర్తింపు లభించని సందర్భాలు కూడా ఉంటాయని, అయినా మన బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తించాలని సూచించారు. రాష్ట్రంలో త్వరలోనే పంచాయతీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఇప్పటినుండే తమ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ పరిస్థితులు ఎదురుకాకుండా ముందస్తు భద్రతా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పి, ఎస్పీలు బోనాల కిషన్, ఏఆర్ అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్, డిఎస్పీలు సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి, నారాయణ నాయక్, డిపిఓ ఏవో ఫర్హాన, ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు మినిస్టీరియల్ అధికారులు , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఆకర్షించేలా బ్లాక్ బెర్రీ దీవి

- పర్యాటక సాంస్కృతిక శాఖ సెక్రెటరీ స్మితా సబర్వాల్

అక్షరదర్బార్, తాడ్వాయి: ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మొండ్యాల తొగు సమీపంలో గల బ్లాక్ బెర్రీ దీవిని పర్యాటక సాంస్కృతిక శాఖ సెక్రెటరీ స్మితా సబర్వాల్, జిల్లా కలెక్టర్ దివాకర్, పర్యాటక అభివృద్ధి సంస్థ తెలంగాణ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్ రెడ్డితో కలిసి సోమవారం రాత్రి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రకృతిని ఆస్వాదిస్తూ పర్యాటకులకు ఆహ్లాదం కలిగించేలా, పర్యాటకులను ఆకర్షించే ఏర్పాట్లు చేశారని కలెక్టర్ ను అభినందించారు.

- భద్రతా బలగాలే టార్గెట్
- పోలీసులే లక్ష్యంగా మావోయిస్టుల పంజా ..
- ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగాల వాహనం పేల్చివేత
- 8 మంది జవాన్లు, ఓ డ్రైవర్ మృతి
- మరికొందరికి తీవ్ర గాయాలు
- బీజాపూర్ జిల్లా కుట్రు రహదారిలో ఘటన
- ములుగు, భద్రాద్రి జిల్లాల్లో ప్రెషర్ బాంబుల కలకలం
- నిన్న వెంకటాపురం మండలంలో బాంబు పేలి వ్యక్తికి గాయాలు
- గత జూన్‌లో ఒకరికి తీవ్ర గాయాలు.. మరొకరు మృతి

ఐఈడీ.. బూబీ ట్రాప్స్!

బాంబుల మోతతో దద్దరిల్లుతున్న దండకారణ్యం

అక్షరదర్బార్, వరంగల్ : ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో దారుణం జరిగింది. భద్రతా బలగాలు ప్రయాణిస్తున్న వాహనాన్ని మావోయిస్టులు ఐఈడీ బాంబుతో పేల్చివేశారు. సోమవారం జరిగిన ఈ ఘటనలో 8 మంది భద్రతా సిబ్బంది, ఒక డ్రైవర్ చనిపోయారని సమాచారం. మరొకరి పరిస్థితి విషమంగా ఉందని, మరో ఐదుగురికి గాయాలయ్యాయని తెలుస్తోంది. బీజాపూర్ జిల్లా బద్రె – కుట్రు రహదారిలో ఈ ఘటన జరిగినట్లు బస్తర్ ఐజీ ధృవీకరించారు. మందుపాతర పేలిన సమయంలో వాహనంలో 15 మంది జవాన్లు ఉన్నట్లు సమాచారం. కూంబింగ్ నిర్వహిస్తున్న పోలీసులను మట్టుబెట్టేందుకే మావోయిస్టులు అడవిలో మందు పాతరలు అమర్చినట్లు తెలుస్తోంది. ములుగు జిల్లా వెంకటాపురం (నూగూరు) మండలం వీరభద్రవరం సమీపంలో మావోయిస్టులు అమర్చిన ప్రెషర్‌బాంబు పేలి ఆదివారం నాగరాజు అనే వ్యక్తి తీవ్రంగా గాయపడిన సంగతి తెలిసిందే. గత జూన్‌లో కర్రెగుట్టపై అమర్చిన ప్రెషర్ బాంబు పేలి చొక్కాల గ్రామానికి చెందిన సునీత గాయపడగా, అదే నెలలో కొంగాల అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఏర్పాటు చేసిన ప్రెషర్ బాంబు పేలి వాజేడు మండలం జగన్నాధపురం గ్రామానికి చెందిన ఇల్లందుల ఏసు మరణించారు. తెలంగాణ– ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో చోటుచేసుకుంటున్న వరుస ఘటనలు స్థానికులను భయాందోళనకు గురిచేస్తున్నాయి.

అబూజ్ మడ్ ఎన్ కౌంటర్ కు ప్రతీకారం

ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల ఏరివేత కొనసాగుతోంది. బస్తర్ రీజియన్‌లో నిన్న భద్రతబలగాలతో జరిగిన ఎదురుకాల్పుల్లో నలుగురు నక్సలైట్లు మృతిచెందిన సంగతి తెలిసిందే. జిల్లా రిజర్వ్ గార్డు దళానికి చెందిన ఒక హెడ్‌కానిస్టేబుల్ కూడా ఎన్‌కౌంటర్‌లో మరణించారు. నారాయణపుర్, దంతేవాడ జిల్లా సరిహద్దుల్లోని దక్షిణ అబుజ్‌మాద్‌లోని అటవీ ప్రాంతంలో శనివారం సాయంత్రం భద్రతా దళాల జాయింట్ టీమ్ కూంబింగ్ చేపట్టింది. ఈ సమయంలోనే మావోయిస్టులు, పోలీసులపైకి కాల్పులకు పాల్పడ్డారు. దీంతో భద్రతా దళాలు ఎదురుకాల్పులు జరిపి, నలుగురు మావోయిస్టులను హతమార్చినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఎదురుకాల్పుల్లో జిల్లా రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ)కి చెందిన ఒక హెడ్ కానిస్టేబుల్ కూడా మృతి చెందినట్లు పేర్కొన్నారు. ఘటన స్థలంలోని ఏకే–47 రైఫిల్, సెల్ఫ్ లోడింగ్ రైఫిల్ (ఎస్ఎల్ఆర్), సహా పలు ఆటోమేటిక్ ఆయుధాలను భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. కాగా ఈ ఎన్‌కౌంటర్‌కు ప్రతీకారంగానే మావోయిస్టులు భద్రతా బలగాలను మట్టుబెట్టే లక్ష్యంతో వారు ప్రయాణిస్తున్న వ్యాన్‌ను బాంబుతో పేల్చి ఉంటారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

భయంభయం..

ఐఈడీ, బూబీ ట్రాప్స్ పచ్చటి అడవుల్లో కలకలం రేపుతున్నాయి. భద్రతా బలగాలను టార్గెట్ చేసుకొని మావోయిస్టులు అమర్చుతున్న మందు పాతరలు భయాందోళనకు గురి చేస్తున్నాయి. అమాయక ఆదివాసీలకు ప్రాణ సంకటంగా మారుతున్నాయి. తెలంగాణ– ఛత్తీస్‌గఢ్ రెండు రాష్ట్రాల సరిహద్దు జిల్లాల్లో బాంబుల మోతతో ప్రజలు ఉలిక్కి పడుతున్నారు. మందు పాతరల వల్ల ప్రాణహాని ఉందని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు సందేహాస్పద అటవీ ప్రాంతాల్లో గత జూన్ 13న క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. ఈక్రమంలోనే భూమిలో అమర్చిన బాబీ ట్రాప్స్ బయటపడ్డాయి. మావోయిస్టులు గుంతలు తవ్వి ఏర్పాటు చేసిన 58 బూబీ ట్రాప్స్ నుంచి 3, 350 పదునైన కడ్డీలను తొలగించి పోలీసులు వాటిని స్వాధీనం చేసుకోవడం అప్పట్లో సంచలనం రేపింది. మావోయిస్టులు అమర్చిన మందు పాతరల వల్ల ఇప్పటికే చాలామంది ప్రాణాలు కోల్పోయారని, తీవ్రంగా గాయాల పాలయ్యారని పోలీసులు ఆరోపిస్తున్నారు.

అవగాహన కల్పిస్తున్న ఎస్సై పరమేష్

భద్రత నిబంధనలపై అవగాహన సదస్సు

అక్షర దర్బార్, శాయంపేట : రోడ్డు భద్రత నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని శాయంపేట ఎస్సై జక్కుల పరమేష్ తెలిపారు. ఈ సందర్భంగా శాయంపేట ఎస్సై మాట్లాడుతూ మండలంలోని పెద్ద కోడెపాక గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్లో విద్యార్థులకు రోడ్ సేఫ్టీ యొక్క అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, విద్యార్థులు ప్రతి ఒక్కరూ రోడ్ సేఫ్టీ నియమాలు పాటించాలని యువకులు వాహనాలపై ఇష్టానుసారంగా వెళ్లకుండా హెల్మెట్ ధరించాలని, మద్యం తాగి వాహనాన్ని నడపడం ఒక వాహనంపై ముగ్గురు వ్యక్తులు వెళ్లడం చట్టరీత్య నేరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు యూత్ అధ్యక్షుడిగా సుంకర శ్రీధర్

అక్షర దర్బార్, రేగొండ: మండలంలోని తిరుమలగిరి గ్రామ మున్నూరు కాపు యూత్ అధ్యక్షునిగా సుంకరి శ్రీధర్ నియమితులయ్యారు.సోమవారం మున్నూరు కాపు పటేల్ యూత్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకోగా యూత్ అధ్యక్షునిగా సుంకరి శ్రీధర్ పటేల్ ,యూత్ ఉపాధ్యక్షునిగా లాంచాని శివ పటేల్ ఎన్నికయ్యారు.ఈ మేరకు వారు మాట్లాడుతూ మున్నూరు కాపు కుల సంఘ అభివృద్ధికి కృషి చేస్తామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు అధ్యక్షులు దేశమీ కిరణ్,కోశాధికారి సుంకరి దేవేందర్,సభ్యులు ఆకుతోట తిరుపతి,ఆకుల శివ, దేష్మి తిరుపతి పాల్గొన్నారు.

31లోగా ఇందిరమ్మ ఇళ్లు

- అత్యంత పారదర్శకంగా పథకం అమలు
- ఎంపీడీవో కార్యాలయాల్లో దరఖాస్తులు..
- భద్రకాళి చెరువు పూడికతీత పనులకు టెండర్లు
- 26 నుంచి రైతు భరోసా.. కొత్త రేషన్ కార్డుల ప్రక్రియ
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- హనుమకొండ కలెక్టరేట్ లో సమీక్ష
- అధికారులకు దిశానిర్దేశం

అక్షరదర్బార్, హనుమకొండ: జనవరి 31లోగా అత్యంత పారదర్శకంగా అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను అందిస్తామని గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు గతంలో దరఖాస్తు చేసుకోని అర్హులైన వారు సంబంధిత ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని, అధికారులు యాప్‌లో నమోదు చేస్తారని అన్నారు. దరఖాస్తు చేసుకున్న ఏ ఒక్క పేదవాడు కూడా అభద్రతకు లోనుకావద్దని, రాజకీయాలకతీతంగా నీరుపేదలకు అందిస్తామన్నారు. హనుమకొండ కలెక్టర్ సమావేశ మందిరంలో మంత్రులు కొండ సురేఖ, పొన్నం ప్రభాకర్‌తో కలిసి హనుమకొండ, వరంగల్ జిల్లాల్లో ఇందిరమ్మ ఇళ్ల సర్వే పురోగతి, భద్రకాళి చెరువు పూడికతీత అభివృద్ధి తదితర అంశాలపై మంత్రి

పొంగులేటి సమీక్షించారు. అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పొంగులేటి మాట్లాడుతూ.. వరంగల్ ప్రాముఖ్యతను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించి హైదరాబాద్ తరహాలో అభివృద్ధి చేసేందుకు రూ. 6 వేల కోట్లను మంజూరు చేశారన్నారు. నగరంలోని ఎయిర్‌పోర్ట్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ను అన్ని విధాలా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రిగా తనకు బాధ్యతలు అప్పగించారన్నారు. భద్రకాళి చెరువు పూడిక తీత, వివిధ అభివృద్ధి, మౌలిక వసతులు కల్పనకు టెండర్లు పిలిచామని అన్నారు.

దేశంలో ఎక్కడా లేని విధంగా ..

దేశంలోనే ఎక్కడా లేని విధంగా రూ. 25 లక్షల 65 వేల మంది రైతులకు రూ 22 వేల కోట్ల 2 లక్షలలోపు రుణమాఫీ చేశామని అన్నారు. రైతు భరోసాపై రాష్ట్రవ్యాప్తంగా కమిటీ పర్యటించి రైతుల నుండి అభిప్రాయాలు సేకరించిందని తెలిపారు. 26వ తేదీ నుండి వ్యవసాయ యోగ్యత గల భూమికి ప్రతి సంవత్సరం ఎకరాకు రైతు భరోసా కింద 12 వేల రూపాయలు అందిస్తామన్నారు. వరి పండించే రైతులకు భరోసా కల్పించే విషయంలో సన్న వడ్లకు 500 రూపాయల బోనస్‌ను ప్రభుత్వం ఇస్తుందన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల్లో కేవలం 108 వేల రేషన్ కార్డులు మంజూరు చేసి కొన్ని తొలగించిందని అన్నారు. జనవరి 26 నుండి కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరిస్తామని అన్నారు.